సంపుటి :02 సంచిక :93 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శనివారం 24, మే 2025

ఉష్ణోగ్రతలు
కనిష్టం : 26
గరిష్టం : 33

## యూపీఎస్సీ సివిల్స్

- ప్రిలిమినరీ పరీక్షలపై నిఘా
- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



03

## పరకాల టు హనుమకొండ రూ.100

- పరకాల బస్టాండ్ లో అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- బస్సులు లేక ఇంటికి వెళుతున్న వృద్ధులు, రోగులు
- పట్టించుకోని అధికారులు

03





# కేసీఆర్ దేవుడు సరే.. మరి దెయ్యాలెవరు?

## తెలంగాణలో మరో రాజకీయ దుమారం

- కేసీఆర్‌కు తనయ కవిత ఎందుకు లేఖ రాశారు?
- లేఖ పెద్ద డ్రామా అంటున్న బీజేపీ, కాంగ్రెస్ నేతలు
- ఘోష్ కమిషన్ విచారణ నేపథ్యంలోనే డ్రామానా?
- బీఆర్ఎస్ నేతలవి డైవర్షన్ రాజకీయాలేనా?
- సోదరికి కేటీఆర్ పరోక్ష వార్నింగ్‌లు వట్టిమాటేనా?

02

విదేశంలో తన కుమారుడి స్నాతకోత్సవానికి వెళ్లి, విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాత్రి హైదరాబాద్ కు చేరుకున్నారు ఎమ్మెల్సీ కవిత. శంషాబాద్ ఎయిర్ పోర్టు వద్దకు అప్పటికే జాగృతి సంస్థ సభ్యులు, ఆమె అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. వారు ప్రదర్శించిన ప్లకార్డుల్లో ఎక్కడా బీఆర్ఎస్ చిహ్నాలు, కేసీఆర్, కేటీఆర్ చిత్రాలు కనిపించలేదు. జై.. కవిత.. జైజై కవిత అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎయిర్‌పోర్ట్ బయటకు వచ్చిన కవిత మీడియాతో మాట్లాడుతూ.. మూడు వారాల క్రితం తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేఖ రాశానని చెప్పుకొచ్చారు. అయితే.. అది అంతర్గతంగా రాసిన లేఖ అని, కొందరు కుట్ర పన్ని లేఖను బాహాటం చేశారని వ్యాఖ్యానించారు. అక్కడితో ఆగకుండా 'కేసీఆర్ దేవుడు.. కానీ.. ఆయన పక్కన దెయ్యాలున్నాయ్' అని సంచలన వ్యాఖ్యలు చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇక అక్కడి నుంచి అధికార పార్టీ ఇతర పార్టీల నాయకులు స్పందించడం మొదలు పెట్టారు. కేసీఆర్, కవిత కలిసి డ్రామాలడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. అసలు.. కవిత చెప్పినట్లుగా కేసీఆర్ పక్కన దెయ్యాలెవరనేది ఆమె వెల్లడించాలని, లేకపోతే.. ఆమె మాటలకు విలువ లేకుండా పోతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి**

# అనునిత్యం అప్రమత్తం

సరస్వతి పుష్కరాలకు రానున్న రెండు రోజుల్లో లక్షలల్లో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సరస్వతి పుష్కరాల కొనసాగుతున్న నేపథ్యంలో 10 వ రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లను పరిశీలించారు.కాళేశ్వరంలో కురిసిన భారీ వర్షానికి పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ పాయింట్లు బురదమయం కావడంతో రాత్రికి రాత్రే రంగంలోకి దిగిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సమన్వయంతో యుద్ధ ప్రాతిపతికన చర్యలు చేపట్టారు. **– అక్షరదర్బార్, కాళేశ్వరం**

- కాళేశ్వరంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ
- వర్షంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించిన ఎస్పీ భక్తుల రద్దీ దృష్ట్యా పటిష్ఠ చర్యలకు ఆదేశాలు

04





# పుర ఎన్నికల్లో సత్తా చాటాలి

- పట్టణంలోని 30 వార్డులను కైవసం చేసుకోవాలి
- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే జీఎస్సార్ పిలుపు
- ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

03





# ఏసీబీ వలలో ఎస్సై

05

రూ.15 వేల లంచం తీసుకుంటూ దొరికిపోయిన వైనం

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్**

అక్షర దర్బార్, మహబూబాబాద్ : గొర్రెలు, మేకల సహకార సంఘం గ్రామ (సొసైటీ) ఎన్నికలు వెంటనే జరపాలని, మహబూబాబాద్ మండలానికి పర్మినెంట్ పశువైద్యులను నియమించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలో ప్రజాసంఘాల కార్యాలయంలో మహబూబాబాద్ పట్టణ సొసైటీ అధ్యక్షులు దేవనబోయిన మల్లేష్ అధ్యక్షతన టౌన్ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ లు పాల్గొని మాట్లాడుతూ... గ్రామాలలో గొర్రెలు, మేకల సహకార సంఘం గ్రామ సొసైటీ ఎన్నికలు సమయం అయిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని, దాని వలన గ్రామ సొసైటీలన్నీ కూడా కుంటుపడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పశుసంవర్ధక శాఖకు సరైన నిధులు కేటాయించి, సరిపడా మందులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ టౌన్ నూతన కమిటీ ఎన్నిక**

మహబూబాబాద్ టౌన్ నూతన కమిటీని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులు దేవనబోయిన మల్లేష్, అధ్యక్షులు గండ్రకోటి కుమార్, ఉపాధ్యక్షులు అమ్మడగాని రఘు, ప్రధాన కార్యదర్శి సోమన




బోయిన లింగయ్య, చెట్ల రాములు, కోడి మురళి, సహాయ కార్యదర్శి దేవనబోయిన శ్రీను, ఎర్ర శీను, రేఖ నవీన్, కోశాధికారి ఎడ్ల శీను, గౌరవ సలహాదారులుగా రేఖ దేవేందర్, కోడి శ్రీను, నేతుల వెంకన్న, దామోదర్, నాయకులు మానక శ్రీను, మహేష్, రాములు, వెంకన్న, శ్రీను, చందా వెంకన్న పాల్గొన్నారు.





## నూతన వధూవరులకు రాణా ప్రతాప్ రెడ్డి ఆశీర్వాదాలు

ఖానాపురం, అక్షర దర్బార్,, మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు బాషాబోయిన వెంకటేష్ సోదరుడు బాషాబోయిన గణేష్ - తేజశ్వనిల వివాహానికి హాజరై నూతన వధూవరులను బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు అందించారు. కార్యక్రమంలో నల్లబెల్లి బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్, బీజేవైఎం జిల్లా నాయకులు కొంకిసా విగ్నేష్ ,జూలూరి మనీష్, నాయకులు ఖలీల్ పాల్గొన్నారు.




## విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంపొందించాలని మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహించబడుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులను క్షేత్ర స్థాయిలో తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు నమోదు పెంచుటకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. అనంతరం బెస్ట్ ప్రాక్టీస్ అవార్డు పొందిన ఉపాధ్యాయులు కోటేశ్వర్లు, శ్రీలతను ఎమ్మార్పీలుగా వ్యవహరించిన వేణుమాధవ్, నాగరాజు, రామకృష్ణ, రాజ్ కుమార్, స్వామి, రాము, చంద్రయ్యలను సత్కరించారు.

# కేసీఆర్ దేవుడు సరే.. మరి దెయ్యాలెవరు?

- తెలంగాణలో మరో రాజకీయ దుమారం
- కేసీఆర్కు తనయ కవిత ఎందుకు లేఖ రాశారు?
- లేఖ పెద్ద డ్రామా అంటున్న బీజేపీ, కాంగ్రెస్ నేతలు
- ఘోష్ కమిషన్ విచారణ నేపథ్యంలోనే డ్రామానా?
- బీఆర్ఎస్ నేతలవి డైవర్షన్ రాజకీయాలేనా?
- సోదరికి కేటీఆర్ పరోక్ష వార్నింగులు వట్టిమాటేనా?

**విదేశంలో తన కుమారుడి స్నాతకోత్సవానికి వెళ్లి, విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాత్రి హైదరాబాద్కు చేరుకున్నారు ఎమ్మెల్సీ కవిత. శంషాబాద్ ఎయిర్పోర్ట్ వద్దకు అప్పటికే జాగృతి సంస్థ సభ్యులు, ఆమె అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. వారు ప్రదర్శించిన ప్లకార్డుల్లో ఎక్కడా బీఆర్ఎస్ చిహ్నాలు, కేసీఆర్, కేటీఆర్ చిత్రాలు కనిపించలేదు. జై.. కవిత.. జైజై కవిత అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎయిర్పోర్ట్ బయటకు వచ్చిన కవిత మీడియాతో మాట్లాడుతూ.. మూడు వారాల క్రితం తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేఖ రాశానని చెప్పుకొచ్చారు. అయితే.. అది అంతర్గతంగా రాసిన లేఖ అని, కొందరు కుట్ర పన్ని లేఖను బాహాటం చేశారని వ్యాఖ్యానించారు. అక్కడితో ఆగకుండా 'కేసీఆర్ దేవుడు.. కానీ.. ఆయన పక్కన దెయ్యాలున్నాయ్' అని సంచలన వ్యాఖ్యలు చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇక అక్కడి నుంచి అధికార పార్టీ ఇతర పార్టీల నాయకులు స్పందించడం మొదలు పెట్టారు. కేసీఆర్, కవిత కలిసి డ్రామాలడు తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. అసలు.. కవిత చెప్పినట్లుగా కేసీఆర్ పక్కన దెయ్యాలెవరనేది ఆమె వెల్లడించాలని, లేకపోతే.. ఆమె మాటలకు విలువ లేకుండా పోతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.**

**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి:**

తాను అప్పుడప్పుడు అలా కేసీఆర్కు లేఖ రాస్తానని, అది అంతర్గతంగా జరుగుతుందని ఎమ్మెల్సీ కవిత శుక్రవారం శంషాబాద్ ఎయిర్పోర్ట్ వద్ద మీడియాతో అన్నారు. కేసీఆర్ దేవుడని.. ఆయన పక్కన దెయ్యాలున్నయని వ్యాఖ్యానించారు. తనకు వ్యక్తిగత అజెండా ఏమీ లేదని తెలిపారు. లేఖ బయటకు రావడం వెనుక ఏదో కుట్ర జరిగిందని వెల్లడించారు. తాను జరగనవి ఏమీ లేఖ రాయలేదని, పార్టీలో పనిచేస్తున్న క్యాడర్ చర్చించుకుంటున్న విషయాలనే రాశానని చెప్పుకొచ్చారు. కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్టు బీజేపీ, కాంగ్రెస్ ఈ విషయంపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ నాయకుడు ఎప్పటికీ కేసీఆరేనని, తమ పార్టీలో చిన్న చిన్న లోపాలు ఉన్నాయని, వాటిని సవరించుకుంటే పార్టీ పటిష్టమవుతుందని వ్యాఖ్యానించారు. ఆమె వ్యాఖ్యలు తెలంగాణలో దుమారం రేపుతున్నాయి. కేసీఆర్, కవిత కలిసి డ్రామా ఆడుతున్నారనే ప్రచారం జరుగుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుపై పీసీ ఘోష్ కమిషన్ ముమ్మర్మంగా విచారణ చేపడుతున్నందునే, ప్రజల్లో బీఆర్ఎస్కు చెడ్డపేరు వస్తుందనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాళేశ్వరం విషయంలో ఇప్పటికే నాటి ముఖ్యమంత్రి కేటీఆర్, నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్రావుకు నోటీసులు అందాయి. వచ్చే నెల మొదటి వారంలో ముగ్గురూ వేర్వేరుగా బహిరంగ విచారణకు హాజరు కావాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్, కవిత.. ఆ పార్టీ వర్గాలు కూడబలుక్కుని కవిత ద్వారా లేఖాస్త్రాన్ని సంధించారనే ప్రచారం జరుగుతున్నది.

**- బీజేపీ, కాంగ్రెస్ నేతల చురకలు..**

కేసీఆర్కు కవిత రాసిన లేఖపై బీజేపీ, కాంగ్రెస్ నేతలు స్పందిస్తున్నారు. ఇవాళ రేపూ అందరూ మొబైల్ ఫోన్లు వాడుతున్నారని ఎవరూ లేఖలు రాసుకోవడం లేదని, కవిత ఇప్పుడు తన దస్తూరితో లేఖ రాయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ పక్కన దెయ్యాలున్నాయని కవిత అన్నారని, ఆ దెయ్యాలెవరో ఆమె ప్రజలకు చెప్పే తప్ప ఆ లేఖకు విశ్వసనీయత ఉండదని వ్యాఖ్యానిస్తున్నారు. లేఖ పెద్ద డ్రామా అంటూ.. కేంద్ర మంత్రి కిషన్రెడ్డి పేర్కొన్నారు.

### కేటీఆర్ పరోక్ష వార్నింగ్

**కేసీఆర్ కు రాసిన లేఖపై ఎమ్మెల్సీ కవిత స్పందించిన తీరుపై శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ.. తన సోదరికి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ అంతర్గత విషయాలను ఎవరైనా బయట మాట్లాడటం సరికాదని అభిప్రాయపడ్డారు. కవిత రాసిన లేఖ తమ పార్టీకి పెద్ద విషయం కాదని కొట్టిపడేశారు. పార్టీలో అందరూ సమానమేనని, ఎవరూ ఎక్కువ తక్కువ కాదంటూ వ్యాఖ్యానించారు. తమ పార్టీలో ప్రతిఒక్కరూ కార్యకర్తలేనని, పార్టీలో ఎప్పటికీ ప్రజాస్వామ్యం ఉంటుందన్నారు. కేసీఆర్కు తరచూ ఎవరైనా లేఖలు రాస్తారని, దానిలో తప్పేమి ఉంటుందని బదులు ప్రశ్నలు వేశారు. మరోవైపు తన సోదరిపై కేటీఆర్ వ్యాఖ్యలు కూడా డ్రామానే అని కొందరు రాజకీయ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.**



# వికసించిన విద్యా కుసుమం

- ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఫలితాల్లో సత్తా చాటిన చిందం సౌమ్య
- జాతీయస్థాయిలో 904 ర్యాంకు
- బాలికల విభాగంలో స్టేట్ టాపర్
- అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



అక్షర దర్బార్, మల్హర్ : గ్రామీణ విద్యా కుసుమం జాతీయస్థాయిలో మంచి ర్యాంకు సాధించింది. వివరాల్లోకి వెళితే.. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ మండలం కొయ్యూరు విశ్వదీప్తి స్కూల్ విద్యార్థిని చిందం సౌమ్య అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో 904 ర్యాంకు సాధించింది. సౌమ్య చిన్నప్పటి నుంచే జాతీయ భావజాలం కలిగి ఉండేదని, ఆమె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు చిందం భాస్కర్- హాసిని ఆల్ ఇండియా సైనిక స్కూల్స్ ప్రవేశ పరీక్షను రాయించారు. పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి చిందం సౌమ్య జాతీయ స్థాయిలో 904 ర్యాంకు సాధించి బాలికల విభాగంలో స్టేట్ టాపర్ గా నిలిచి భూపాలపల్లి జిల్లాకు పేరు తీసుకువచ్చింది. విద్యార్థిని ప్రతిభపై ఉపాధ్యాయులు ఎంకే సుదర్శన్, తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# పుర ఎన్నికల్లో సత్తా చాటాలి

- పట్టణంలోని 30 వార్డులను కైవసం చేసుకోవాలి
- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే జీఎస్సార్ పిలుపు
- ఘనంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



అక్షరదర్బార్, భూపాలపల్లి: త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, భూపాలపల్లి పట్టణంలోనీ 30 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందాలని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన పట్టణంలోని మొత్తం 30 వార్డుల ముఖ్య నేతలతో ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, పార్టీ జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజితో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుంచి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### ఘనంగా టీపీసీసీ చీఫ్ బర్త్ డే వేడుకలు

టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజితో కలిసి కేకు కట్ చేసి వేడుకలు జరిపారు.

# నంబాలది భూటకపు ఎన్ కౌంటర్

- హైకోర్టును ఆశ్రయించిన కుటుంబ సభ్యులు
- కేశవరావు మృతదేహాన్ని అప్పగించాలని పిటిషన్
- విచారణ చేపట్టిన ధర్మాసనం
- ఛత్తీస్ గఢ్ అధికారులను సంప్రదించాలని సూచన

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : ఛత్తీస్‌గఢ్‌లో మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఘటనపై ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నంబాల ఎన్‌కౌంటర్ భూటకమని, ఇప్పటికీ కేశవరావు మృతదేహాన్ని అప్పగించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నంబాల కేశవరావు తల్లి భారతమ్మ, అన్నయ్య దిల్లేశ్వరరావు, సజ్జ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి నంబాల మృతదేహాన్ని అప్పగించాలంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకునేందుకు జగదల్‌పూర్‌కు వెళ్లిన కుటుంబ సభ్యులను ఛత్తీస్‌గఢ్ పోలీసులు బెదిరించారని, ఏపీ పోలీసులు కూడా సహకరించకుండా అంత్యక్రియలు నిర్వహించొద్దని ఒత్తిడి తెస్తున్నారని పిటిషనర్ల తరఫున సీనియర్ కౌన్సిల్ సత్యప్రసాద్ వాదనలు వినిపించారు. ఘటనపై విచారణ జరిపి, మృతదేహాలను అప్పగించాల్సిందిగా కోరారు. ఘటనపై హైకోర్టు ధర్మాసనం శనివారం విచారణ జరిపింది. ఘటన ఛత్తీస్‌గఢ్‌లో జరిగిందని, అక్కడే సంబంధిత అధికారులను సంప్రదించాలని హైకోర్టు సూచించింది.

# యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలపై నిఘా

- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరిగే యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రం వద్ద 25వ తేది ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా ఉండరాదని ఆయన సూచించారు. ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డీజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాల్లోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.



# పరకాల టు హనుమకొండ @ రూ.100

- పరకాల బస్టాండ్ లో అవస్థలు పడుతున్న ప్రయాణికులు.
- బస్సులు లేక ఇంటికి తిరిగి వెళుతున్న వృద్ధులు, రోగులు
- పట్టించుకోని అధికారులు.

అక్షరదర్బార్, పరకాల: పరకాల బస్టాండ్ నుంచి హనుమకొండ, హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు బస్సుల కోసం ఎదురు చూసి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శనివారం పరకాల బస్టాండ్ లో బస్సుల కోసం వందల మంది ప్రయాణికులు ఎదురుచూస్తూ నానా అవస్థలు పడుతున్న సంఘటన కనపడింది. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు పరకాల డిపో బస్సులన్నీ పంపియడంతో పరకాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన విద్యార్థులు, వృద్ధులు, అత్యవసరంగా హాస్పిటల్ కి వెళ్లాల్సిన రోగులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సులు లేక వృద్ధులు, రోగులు తిరిగి వారి ఇంటికి వెళుతున్నారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పుణ్యమా అంటూ ఆర్టీసీ బస్సుల్లో మునపటి కంటే ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఈ క్రమంలో బస్సుల్లో సీట్లు దొరక్క మహిళా ప్రయాణికులు సహా సాధారణ ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే, ఆక్యుపెన్సీతో ఆర్టీసీ సంస్థ లాభాల్లో ఉన్నా సరిపడా సర్వీసులు లేక అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### - ప్రైవేట్ వాహనాల్లో హనుమకొండకు రూ.100

ఇదే అదనుగా చూసిన ప్రైవేట్ వాహనదారులు పరకాల నుండి హనుమకొండ కు వంద రూపాయలు ప్రయాణ చార్జీలు వసూలు చేస్తున్న సంఘటన కనపడుతుంది. ఇష్టముంటే ఎక్కండి లేకుంటే మీ ఇష్టం అంటూ ప్రయాణికుల అవసరాలను ఆసరాగా చేసుకుని డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారు.

### - పరిమితికి మించి...

సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో 50 మందికి సీటింగ్ కెపాసిటీ ఉంటుంది కానీ ప్రస్తుతం బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ఒక్కో బస్సులో 80 నుంచి 100 మంది వరకు ప్రయాణం సాగిస్తున్నారు. ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రద్దీ సమయాల్లో బస్సు సర్వీసులు పెంచాలని కోరుతున్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్ళ పల్లి మండలంలోని ఇప్పలపల్లి , బంగ్లాపల్లి గ్రామాలకు చెందిన గడ్డం కుమార్, అన్నబోయిన హర్షవర్ధన్ ఫోన్ లను పోగొట్టుకుని మొగుళ్ళ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై అశోక్ ఆదేశాల ప్రకారం కానిస్టేబుల్ జ్యోతి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి శనివారం మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ చేతుల మీదుగా బాధితులకు అప్పగించారు. ఫోన్ ని ట్రేస్ చేయడంలో ముఖ్యపాత్ర వహించిన సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబుల్ జ్యోతిని ఎస్ఐ అభినందించారు,

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు

- గత వారంలో 28 మందికి జైలు శిక్ష
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 28 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షం, పరోక్షంగా గాని రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారకులు కావడంతో కొన్ని సందర్భాల్లో సదరు మద్యం సేవించిన వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించే వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానంగా వరంగల్ ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత వారం  రోజుల్లో ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 387 కేసులు నమోదు కాగా, ఇందులో 28 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ  కోర్టు తీర్పు ఇవ్వగా, రూ.4లక్షల 7oవేల ఆరువందలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 144 కేసులు నమోదు కాగా ఇందులో 14 మందికి జైలు శిక్ష పడగా, రూ.2లక్ష 20వేలు వాహనదారులు కోర్టులో జరిమానా చెల్లించారు. ఇదే రీతిలో వరంగల్ స్టేషన్ లో 122 కేసుల్లో 11మందికి జైలు శిక్ష, రూ.1లక్ష 15వేల ఏడువందల జరిమానా,  హన్మకొండ స్టేషన్ పరిధిలో మొత్తం 121 కేసులు నమోదు కాగా  ఇందులో ముగ్గురికి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో మొత్తం రూ.1లక్ష 34వేల తొమ్మిది వందల జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.



## పరకాలలో పీసీసీ చీఫ్ జన్మదిన వేడుకలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 59వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల, నడికూడ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, కుంకుమేశ్వర స్వామి ఆలయకమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ కమిటీ మరియు సమన్వయకమిటి సభ్యులు చిన్నల గొనాద్,మంద రాంచెందర్,బొచ్చు చెందర్,చందుపట్ల రాఘువరెడ్డి,పంచగిరి జయమ్మ, మార్క రఘుపతి గౌడ్, పసుల రమేష్,మడికొండ సంపత్ కుమార్, మాజీ జెడ్పిటిసి పాడి కల్పన దేవి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పరకాలలో విజయ డెయిరీ పార్లర్

### ప్రారంభించిన చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ కేంద్రం బస్టాండ్ సమీపంలో శుక్రవారం రోజు నూతనంగా ఏర్పాటు చేసిన విజయ డైరీ పార్లర్ ను విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయ డెయిరీ సేవలు, ఉత్పత్తి నాణ్యత ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు.



## అనునిత్యం అప్రమత్తం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కాళేశ్వరంలో ఏర్పాట్ల పరిశీలన

అక్షరదర్బార్, కాళేశ్వరం: సరస్వతి పుష్కరాలకు రానున్న రెండు రోజుల్లో లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సరస్వతి పుష్కరాల కొనసాగుతున్న నేపథ్యంలో 10 వ రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లను  పరిశీలించి వాకి టాకీ ద్వారా రానున్న రెండు రోజులు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సరస్వతి ఘాట్ లో భక్తల రద్దీని పరిశీలించి కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, రక్షణ చర్యలు, వీఐపీలు పుణ్య స్నానాలు ఆచరించడానికి ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని, కంటైనర్ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. మెయిన్  ఘాట్ నుంచి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన మట్టి రోడ్డులో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఘాట్ ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని తెలిపారు.  కాళేశ్వరం లోని పలుగుల జంక్షన్, తాత్కాలిక బస్టాండ్, ఇప్పల బోరు జంక్షన్, పార్కింగ్ స్థలాలను పరిశీలించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పోలీసులతో మాట్లాడి తగు సలహాలు, సూచనలు అందజేశారు.

## నాగారంలో రైతు అవగాహన సదస్సు




అక్షర దర్బార్ , పరకాల : పరకాల మండలం నాగారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలో రైతులకు వ్యవసాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.  ఈ కార్యక్రమంలో ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు.  కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్. అశ్విని, డాక్టర్ మాధవి, మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్, వ్యవసాయ  విస్తరణాధికారి కాటం రాజు, వ్యవసాయ విద్యార్థులు అజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం




నర్సంపేట అక్షర దర్బార్ ,,బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో పది రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ క్రీడా శిబిరం శనివారంతో  ముగిసింది ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ మేడం  హాజరై  మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు వివిధ రంగాలలో శిక్షణ పొందడానికి శిక్షణ శిబిరాలు ఎంతో దోహద పడతాయన్నారు పిల్లలు మొబైల్ ఫోన్స్ తదితర వాటికి దూరంగా ఉండడానికి వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ట్రెజరర్ మేడం మాట్లాడుతూ భగవద్గీత నేర్చుకోవడం వలన విద్యార్థులు విలువలతో కూడిన వ్యక్తిత్వమును పెంపొందించుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన  విద్యార్థులకు చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి , ట్రెజరర్ డాక్టర్ వనజ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి , ప్రిన్సిపాల్ జ్యోతి, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ భవాని, ఏవో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెంటిల్‌మెన్ ఏసీపీ శ్రీనివాస్

- రామగుండం ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరణ
- విధి నిర్వహణలో ఆయనది ప్రత్యేక శైలి
- సమాజ హితమే.. ఆయన అభిమతం
- 'హాకీ' శ్రీనివాస్ గా ప్రత్యేక గుర్తింపు




అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: నీతి నిజాయితీ ఆయన సొంతం..! విధి నిర్వహణలో ఆయనదో ప్రత్యేక శైలి..! సమాజ హితమే.. ఆయన అభిమతంగా.. పోలీస్ శాఖలో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని అలవర్చుకొని... "హాకీ" శ్రీనివాస్ గా పోలీసు శాఖలో ఒక  గుర్తింపు తెచ్చుకున్న ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ శుక్రవారం రామగుండం కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్ పై 'అక్షరదర్బార్' ప్రత్యేక కథనం... ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాల పట్టణానికి చెందిన చేల్పూరి శ్రీనివాస్ సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. ప్రాథమిక విద్య పరకాలలో చదివారు. డిగ్రీ హన్మకొండ కాకతీయ యూనివర్సిటీలో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగారు. చిన్నప్పటి నుంచి ఆటల్లో చురుకుగా ఉండే సీహెచ్ శ్రీనివాస్ కు "హాకీ" క్రీడా అంటే ప్రాణం.. తనకిష్టమైన క్రీడల్లో రాణించి అదే క్రీడా కోటలో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించారు. ఒకే సమయంలో మూడు ఉద్యోగాలు సాధించినా పోలీసు శాఖ అంటే మక్కువతో సివిల్ ఎస్సై ఉద్యోగంలో 1996 బ్యాచ్ ఎస్సైగా హైదరాబాద్ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. శిక్షణ అనంతరం కరీంనగర్ జిల్లా చొప్పదండి పోలీస్ స్టేషన్ లో ప్రొబేషనరీ ఎస్సైగా పనిచేసారు. తొలి పోస్టింగ్ 1998లో ఇల్లంతకుంట ఎస్సైగా పనిచేశారు. 2000 సంవత్సరంలో చందుర్తి ఎస్సై, 2002లో పోత్కపల్లి ఎస్సై, 2004లో భసంత్ నగర్ ఎస్సై, 2006లో మల్లాపూర్ ఎస్సై, 2008లో ధర్మారం ఎస్సై, 2010 సుల్తానాబాద్ ఎస్సైగా పనిచేస్తూ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. 2011 నుంచి సీఐగా పీటీసీలో పనిచేశారు. సీఐగా అదిలాబాద్ జిల్లా ముధోల్, కరీంనగర్ జిల్లా ధర్మపురి, హుజురాబాద్ లో పని చేశారు. 2021లో డీఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లాలో సీఐడి ఏసీపీగా మూడు సంవత్సరాలు పనిచేశారు. నిర్మల్, సిరిసిల్లలో డిసీఆర్బీ ఏసీపీగా పనిచేస్తూ కొద్ది రోజుల క్రితం జరిగిన 77 మంది ఏసీపీల బదిలీల్లో భాగంగా రామగుండం కమిషనరేట్ లో రామగుండం ట్రాఫిక్ ఏసీపీగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సామాన్య కుటుంబంలో జన్మించి ఎస్సై స్థాయి నుంచి ఏసీపీ వరకు అంచలంచెలుగా ఎదిగారు. స్నేహితులంటే అమితంగా ప్రేమించే ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ కు క్రీడలు అంటే మక్కువ. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన చందుర్తి, ఇల్లంతకుంట తదితర పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించి పోలీస్ డిపార్ట్మెంట్లో తన సత్తాను చాటుకున్నారు. ఎక్కడ డ్యూటీ చేసినా అక్కడ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ తన ఉద్యోగ ప్రయాణంలో మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆశిద్దాం.

# స్ఫూర్తితో టెన్త్ ఫెయిల్ విద్యార్థులకు ప్రేరణ

చెన్నారావుపేట/దుగ్గొండి/నర్సంపేట, అక్షర దర్బార్ : ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల్లో ప్రోత్సాహం, ప్రేరణ కల్పించడానికి ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదవ తరగతి పరీక్షలో ఫెయిల్ అయిన 649 మంది విద్యార్థులకు శనివారం నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపూర్,



నల్లబెల్లి, నెక్కొండ మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో అధికారులు, నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రేరణ, అవగాహన తరగతులు నిర్వహించారు. కార్యక్రమాల్లో డిఆర్డీఓ కౌసల్యాదేవి, డీఏవో అనురాధ, జిల్లా ఎస్సీ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన సోదా..



అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి బావ చెన్నారావుపేట సింగిల్ విండో చైర్మన్ ముప్పిడి సత్యనారాయణ రెడ్డి శనివారం రోజు అకాల మరణం చెందగా వారి పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ, పరకాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపి తొర్రూరు రూరల్ ప్రధాన కార్యదర్శిగా యాకన్న గౌడ్

అక్షర దర్బార్, తొర్రూరు : బీజేపీ తొర్రూరు రూరల్ మండల ప్రధాన కార్యదర్శిగా మూడవసారి మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కొండ యాకన్న గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కొండ యాకన్న గౌడ్ మాట్లాడుతూ.. బీజేపి బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని, తన నియమకానికి సహకరించిన బీజేపి జిల్లా అధ్యక్షుడు సాద రమేష్, పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ లేగా రామ్మోహన్ రెడ్డి, తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు రాంబాబు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

**ముల్కనూరు ఏఎస్ఐ కటకం సంపత్**

అక్షర ధర్బార్, భీమదేవరపల్లి: సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ముల్కనూర్ ఏఎస్ఐ కటకం సంపత్ అన్నారు. ముల్కనూర్ మహిళ స్వకృషి డైరీ లో ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ ఐ మాట్లాడుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. లోన్ ఆప్ ల పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలను నివారించాలి

**డీఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్**

అక్షర దర్బార్, మహబూబాబాద్ : భ్రూణ హత్యలను నివారించాలని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పి.సి.పి.ఎన్.డి.టి ఆక్ట్ లపై జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా, ఏ హాస్పిటల్లోనైనా అబార్షన్ జరిగితే చెప్పాలని, ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఏసీబీ వలలో ఎస్సై

**- రూ.15 వేల లంచం తీసుకుంటూ దొరికిపోయిన వైనం**




అక్షరదర్బార్, జగద్గిరిగుట్ట: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు లంచావతారాలపై పంజా విసురుతున్నారు. ప్రజలకు పని చేయటానికి లంచం డిమాండ్ చేస్తున్న ప్రభుత్వ శాఖల్లోని అవినీతిపరులపై వల విసురుతున్నారు. ఈ క్రమంలో వివిధ శాఖల్లో ఏసీబీ అధికారులు పలువురు లంచగొండులను వలపన్ని పట్టుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్ లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఎస్సై కే శంకర్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో సౌండ్ పొల్యూషన్ కేసులో బ్యాండ్ బాజా వారి సామాగ్రి సీజ్ చేశారు. ఈ సామాగ్రిని తిరిగి ఇచ్చేందుకు ఎస్సై శంకర్ రూ.15 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను సంప్రదించారు. శనివారం ఎస్సై కే శంకర్ మరో వ్యక్తి నాగేందర్ ద్వారా రూ.15 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఎస్సై శంకర్, నాగేందర్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తేవాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



అక్షర దర్బార్,ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణ కార్యక్రమం నందు మౌలిక భాష, గణిత సామర్థ్యాల సాధన కొరకు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలుపరిచి, విద్యార్థులు అభ్యసన స్థాయిలను పెంచాలని కోరారు. జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడిబాటలో పాల్గొని విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, వివిధ సంఘాల బాధ్యులు అబ్బా బుచ్చిరెడ్డి, రాజు, లక్ష్మణరావు, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్షంలో ట్రాఫిక్ క్లియరెన్స్ చేసిన ఎస్పీ

**- భక్తుల రద్దీ దృష్ట్యా పటిష్ట చర్యలకు ఆదేశాలు**



అక్షరదర్బార్, కాళేశ్వరం: శుక్రవారం రాత్రి కాళేశ్వరంలో కురిసిన భారీ వర్షానికి పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ పాయింట్లు బురదమయం కావడంతో రాత్రికి రాత్రే రంగంలోకి దిగిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సమన్వయంతో యుద్ధ ప్రాతిపతికన చర్యలు చేపట్టారు. శనివారం వేలాది వాహనాల్లో లక్షలాదిగా భక్తులు తరలి రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో రంగంలోకి దిగిన ఎస్పీ కిరణ్ ఖరే కాలినడకన, ఏఎస్పీలు చేతన్ నితిన్, రాహుల్ రెడ్డి, సీఐ రామచందర్ రావుతో కలిసి కాళేశ్వరం నుంచి అన్నారం వరకు ట్రాఫిక్ జాం మార్గాన్ని వర్షంలో తడుస్తూ, సిబ్బందికి వాకి టాకీ ద్వారా ఎప్పటికప్పుడు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ, ట్రాఫిక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ సరస్వతి పుష్కర స్నానానికి మరో రెండు రోజులే మిగిలి ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

# జీపీవో పరీక్షకు ఏర్పాట్లు చేయాలి

**మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్**

అక్షర దర్బార్, మహబూబాబాద్ : ఈనెల 25న జరగబోయే జీపీవో రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే జి.పి.ఓ పరీక్ష ఏర్పాట్లను రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ వెంట డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో చంద్ర రాజేశ్వర్, పట్టణ సీఐ దేవేందర్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, ఈడీఎం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి రూ. పదివేలు అందజేత

దుగ్గొండి అక్షర దర్బార్ : మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన యాట రవి అనారోగ్యంతో మృతిచెందగా అతడి కుటుంబానికి రేకంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, గ్రామ అధ్యక్షులు మాదారపు కన్నయ్య గట్టికొప్పుల నర్సిహాస్వామి ఆసల ఐలయ్య ఆసలా అశోక్ కానుగుల కోటి పింగిలి రవీందర్ రాంపీస చిరంజీవరావు సోమిడి బిక్షపతి చెలిక సత్యం పొన్నం శివ పొన్నం వేణు పొన్నం శ్రవణ్ చెలిక తిరుపతి ఒలిగే సురేష్ మాదారపు రాజేష్ మంద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915